పాఠక మహాశయులకు,

ఈ సంచిక ఈ రోజు ఇంత అందంగా, ఇలా మీ ముందుకు రావటానికి ఎంతో మంది స్ఫూర్తి, ప్రోత్సాహము తోడ్పడ్డాయి. ముఖ్యంగా మా వెన్ను తట్టి ప్రోత్సహించిన St. Louis హిందూ దేవాలయ అర్చకులు శ్రీ శ్రీనివాస్ గారికి, ఇందులోని కొన్ని అంశాల్ని కావలసిన రీతిలో తీర్చి దిద్దడానికి సహకరించిన మిత్రులు కాశీసోమయాజుల మధు గారికి, M.V. కృష్ణారావు గారికి, ఇంకా ప్రత్యక్షంగానూ, పరోక్షంగాను సహకరించిన వారందరికి ధన్యవాదములు తెల్పుకుంటున్నాము.

ఈ సంచికలోని 'చెప్పుకోండి చూద్దాం!', 'సామెత కథలు', 'పదచదరంగం','పొడుపు కథలు' మొదలైన అంశాలు మీకు మూడు నెలలకు సరిపోకపోయి ఉండవచ్చు. వచ్చే సంచికలో 'మీకు తెలుసా?', 'మేధmatrix' లాంటి మరికొన్ని అంశాలు అందించే ప్రయత్నం చేస్తున్నాము. మీరు కూడా మీ మీ అవకాశమును బట్టి ఏవైనా విశేషాలు, వార్తలు పంపిస్తే వాటిని ప్రచురించే ప్రయత్నం చేస్తాము.

మీ అమూల్యమైన సలహాలు పంపిస్తారు కదూ!

తిరిగి వచ్చే సంచికలో కలుద్దాం.

ధన్యవాదాలు

సంపాదక బృందం.